బ్రహ్మోత్సవాల్లో మౌలిక వసతులు కల్పించాలి

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, డిసెంబర్ 7 : మండలంలోని చిన్నరాజ మూల్ గ్రామంలోని ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బంది దలేకుండా అన్ని రకాల మౌలిక వసతులు తీసుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో మండలంలోని చిన్నరాజ మూల్ దేవస్థాన బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి వారం రోజుల పాటు నిర్వ హించే జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక వస తులు కల్పించాలని దేవస్థాన చైర్మన్‌కు సూచించారు. అనంతరం మండలంలోని చౌదర్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో బలరాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ హన్మంతు రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే అనురుధ్‌రెడ్డి

భైరంపల్లిలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మిడ్జిల్/జడ్చర్ల, డిసెంబర్ 7 : మండలాభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే అనురుధ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సీసీరోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి రూ.13లక్షలు, భైరంపల్లి రూ.8.90లక్షలతో సీసీ రోడ్డు, దోనూర్ రూ.17.8లక్షలు, చిల్వేర్ గ్రామంలో రూ.12లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వాడ్యాల్ రూ.17.8లక్షలు, మసిగుండ్లపల్లి రూ.17.8లక్షలు, మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల రూ.13.35లక్షలతో సీసీరోడ్డు నిర్మాణాలకు భూమిపూజ చేశారు. బోయిన్‌పల్లిలో రూ.3.50కోట్లతో నిర్మిస్తున్న 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిడ్జిల్ మండల కేంద్రం నుంచి కొత్తపల్లి వరకు రూ.25 కోట్లుతో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మండలం గంగాపూర్‌లోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ పాలకవార్గాన్ని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా జనార్దన్‌రెడ్డి, సభ్యులుగా మల్లికార్జుణయాదవ్, జంగయ్య, రాంచంద్రయ్య, రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అలివేల, శ్రీను, చెన్నయ్య, శేఖర్, విశ్వప్రసాద్, శంకర్, మహేశ్‌కుమార్‌లను ఎంపిక చేయగా శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ ప్రమాణ స్వీకా రోత్సవానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హాజరై కమిటీ చైర్మన్ తోపాటు సభ్యులతో దేవాదాయశాఖ మహ బూబ్‌నగర్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ వీణా చే ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు ముందు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రన్స్ జ్యోతి, కాంగ్రెస్ మండ లాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రబ్బాని, నాయకులు వెంకటయ్య, గౌస్, సాయిలు, విజయ్‌కుమార్, వెంకటేశ్ గౌడ్, సాయిలు, మల్లయ్య, బంగారు, శివ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామీణ వైద్యులు

మక్తల్, డిసెంబర్ 7 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ దవాఖానల్లో కమ్యూనిటీ పారామెడిక్ శిక్షణ అందించి సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ శనివారం మక్తల్ నియోజకవర్గం గ్రామీణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మక్తల్ గ్రామీణ వైద్యుల తాలూకా అధ్యక్షుడు సిద్ధిరా మేశ్వర్ మాట్లాడుతూ 60 శాతం గ్రామీణ వైద్యులు శిక్షణ పొందినప్పటికీ వారికి శిక్షణ సర్టిఫికెట్లు అందించలేదని, రాబోయే అసెంబ్లీ సమావేశంలో గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ అందించి మిగిలిన 40శాతం గ్రామీణ వైద్యులకు, శిక్షణను ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసే విధంగా అసెంబ్లీలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరామన్నారు. దీంతో, ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించి గ్రామీణ వైద్యులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లేందుకు అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. ఎమ్మెల్యేకు విన తిపత్రం ఇచ్చిన వారిలో మక్తల్ తాలూకా గ్రామీణ వైద్యులు ఉన్నారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేదీ: 22-12-2024, సాయంత్రం 4.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.
ఈ క్రింద సూచించిన వివరములు తేదీ: 07-12-2024 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేదీ: 08-12-2024 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడును.

బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు

మహబూబ్‌నగర్-I బ్రాంచ్, మహబూబ్‌నగర్ జిల్లా

క్రస.ం.	రుణగ్రస్తుని పేరు	ఖాతా నెం.	మొత్తం బరువు గ్రాములో
1	క్రిష్ణారెడ్డి	331006540010064	91.80 గ్రాములు
2	క్రిష్ణారెడ్డి	331006540011076	88.60 గ్రాములు
	మాచారం బ్రాంచ్, మహబూబ్‌నగర్ జిల్లా		
1	శివోల్ల విష్ణేష్ గౌడ్	260616630000196	19.55 గ్రాములు
	నారాయణపేట బ్రాంచ్, నారాయణపేట జిల్లా		
1	పూల్యానాయక్ తండ్రి దేవిజా నాయక్	087016540000629	15.75 గ్రాములు
	లాలకోట బ్రాంచ్, నారాయణపేట జిల్లా		
1	గొల్లరాజు	097016530003421	18.00 గ్రాములు
2	గొల్లరాజు	097016530003422	10.00 గ్రాములు
3	గొల్లరాజు	097016530003403	18.00 గ్రాములు
	ఎర్రవల్లి చౌరస్తా బ్రాంచ్, జోగులాంబ గద్వాల జిల్లా		
1	కొక్కన్నగారి భాగ్యలక్ష్మి	194416540005145	12.70 గ్రాములు
	గద్వాల బ్రాంచ్ - II, జోగులాంబ గద్వాల జిల్లా		
1	ఎస్.కె.జలీల్	015616540004696	16.5 గ్రాములు
	అమరచింత బ్రాంచ్, వనపర్తి జిల్లా		
1	Legal heir of ఎ. కుర్వ చిన్న బాలప్ప	071230100217324	35.6 గ్రాములు
	చిట్యాల వనపర్తి బ్రాంచ్, వనపర్తి జిల్లా		
1	ఎస్.మల్లేష్	267216630000628	43.00 గ్రాములు

షరతులు : - (1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంనందు పాల్గొనదలచినవారు PAN కార్డుతో EMD క్రింద రూ.10,000/- తేదీ: 22-12-2024, ఉ॥ 10:00 గం.ల నుండి 04:00 గం॥లోపు పైన తెల్పిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) పాడ్పు పాటుదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధికారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.
తేదీ:07-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విరివిగా విరాళాలు అందించాలి

● కలెక్టర్ విజయేందిరబోయి

విరాళాలు సేకరించే ఎన్‌సీసీ విద్యార్థులు, మాజీ సైనికులతో కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 7: సైనిక పతాక దినోత్సవ నిధికి విరివిగా విరాళాలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయికోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పతాక నిధికి తన వంతు సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సరిహద్దు రక్షణలో నిరంతరం ఎంతో బాధ్యతతో, త్యాగనిరతితో, అంకిత భావంతో మహత్తర భూమిక నిర్వ హిస్తున్న సైనికుల సహాయార్థం సైనిక పతాక దినోత్సవ నిధి ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేశ రక్షణలో జీవితాన్ని అంకితం చేసిన సైనికులు, వారి కుటుంబాలకు సహాయం చేసేందుకు జిల్లాలోని వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ప్రజలంతా ఎవరికి తోచినంత వారు సాయం చేయాలని కోరారు. ప్రతి స్టిక్కర్‌కు నామమాత్రపు విలువ రూ.2లు, కారు ప్లాగ్ రూ.5లుగా నిర్ణయించినట్లు తెలిపారు. దాతలు విరాళం డిమాండ్ డ్రాఫ్ట్, చెక్కు రూపేణా డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, తెలంగాణ, హైదరాబాద్-500032 పేరున ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, మహబూబ్‌నగర్ కార్యాలయానికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సైనికులు వెంకట్‌గౌడ్, ఎండీ. సామ్యూల్, కేవీ.ప్రసాద్, రాములు, రాజవర్ధన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రహమత్‌బేగ్, శాంతయ్య, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 7: ఆదివారం నుంచి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అర్హత గుర్తింపు సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సర్వే అధికారుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సర్వేయర్లు సర్వే నిర్వహించాలన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రాధాన్యత ఉంటుందని, ఇంటి నిర్మాణానికి 60 గజాలు, 400 చదరపు అడుగులలో ఇంటి నిర్మాణానికి స్థలం ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇంటి నిర్మా ణానికి రూ.5లక్షలు ఖర్చు చేస్తుందని, వందశాతం రాయితీ ఉంటుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, హౌజింగ్ పీడీ వైద్యం భాస్కర్ పాల్గొన్నారు.

నేతన్నలు ఆధునికతను అందిపుచ్చుకోవాలి

● అదనపు కలెక్టర్ మోహన్‌రావు

చేనేత కార్మికులకు చెక్కు అందజేస్తున్న అదనపు కలెక్టర్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 7: నేతన్నలు ఆధునికతను అంది పుచ్చుకోవాలని మహ బూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సరికొత్త డిజైన్లు, వైవిధ్యభరిత వైవిధ్య వస్త్రాల తయారీతో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేతన్నకు చేయూత ద్వారా చేనేత కార్మికుడు పొదుపు చేసుకున్న డబ్బుకు రెండింతలు ప్రభుత్వం వాటాగా వారి అక్కౌంట్లలో జమ చేస్తుందన్నారు. నేతన్నకు చేయూత పథకం కింద రూ.2.15కోట్ల చెక్కును అందించారు. సమావేశంలో చేనేత జౌళిశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగలత, ఏడీ బాబు, సిబ్బంది భిక్షప్ప, రాజేష్, లావణ్య, విజయ్ పాల్గొన్నారు.

టీబీ నియంత్రణకు సహకరించాలి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 7: టీబీ నియంత్రణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ కోరారు. శనివారం కలెక్టరేట్‌లో క్షయ నిర్ధారణ పరీక్షల అంబులెన్స్ వందరోజుల సేవలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పూర్తి ఉచితంగా అంబులెన్స్‌లోనే చేస్తారని అన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్‌రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణ అధికారి మల్లికార్జున్, డీఐవో పద్మజ, జిల్లా మాస్‌మీడియా అధికారి మంజుల పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, డిసెంబర్ 7 : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను శనివారం అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని అడిగి తెలుసు కొని, విద్యార్థులకు మంచి భోజనాన్ని వడించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో అనురాధ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాయిచూర్-బీజపూర్ రైల్‌ను పాలమురుకు కొనసాగించాలి

మరికల్/ధన్వాడ, డిసెంబర్ 7 : రాయిచూర్ నుంచి బీజ పుల్‌కు నడిచే ప్యాసింజర్ లైన్‌ను మహబూబ్‌నగరకు పొడిగించాలని బీజేపీ నాయకులు మహ బూబ్‌నగర్ ఎంపీ అరుణమ్మకు శనివారం వినతిపత్రం అందజేశారు. అలాగేశాఖ ఎక్స్‌ప్రెస్ రైల్‌ను మరికల్‌లో నిలుపాలనని కోరారు. స్పందించిన ఎంపీ రైల్వే అధికారులతో మాట్లాడి రైలు పొడి గింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ధన్వాడ మండలంలో నూతనంగా మంజూరైన నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ధన్వాడలో ఎంపీ అరుణమ్మకు విన తిపత్రం అందజేశారు. కార్య క్రమంలో నాయకులు నర్సన్ గౌడ్ తిరుపతిరెడ్డి, వేణుగోపాల్, వెంకటేశ్, నరేశ్, రాజేశ్, రమేశ్, నిఖీల్, మోహన్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

జాబితాను చూయిస్తున్న జడ్చర్ల ఎంపీడీవో

జడ్చర్ల, డిసెంబర్ 7 : 2024 గ్రామ పంచాయతీ ఎన్నికల ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయకుమార్ ఆధ్వర్యంలో నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జడ్చర్ల మండలంలో మొత్తం 45 గ్రామ పంచాయతీలు, మొత్తం 376వార్డులు ఉన్నట్లు తెలిపారు. దీనిపై ఏమైన అభ్యంతరాలుంటే ఈనెల 12వ తేదీలోగా లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 10వ తేదీన వివిధ రాజకీయపార్టీ ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుపై ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేశామని, ఏమైన అభ్యంతరాలుంటే తెలుపాలని కోరారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, డిసెంబర్ 7 : మండలంలోని 54 గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ఎంపీడీవో జయరామ్‌నాయక్ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం మండలంలోని 54 గ్రామ పంచాయతీలకు గానూ 454 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటిపై ఈనెల 12వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

అభ్యంతరాలు తెలపాలి

నారాయణపేట, డిసెంబర్ 7 : గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల కోసం గ్రామ పంచాయతీ వార్డుల వారీగా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను తయారు చేసి అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో శనివారం ప్రచురించరని డీపీవో కృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలుంటే ఈనెల 12వ తేదీలోగా ఎంపీడీవోల దృష్టికి తీసుకువస్తే తదుపరి చర్యలు తీసుకుంటమని ఆయన తెలిపారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, డిసెంబర్ 7 : ఎన్నికల కమిషన్, కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 220 వార్డ్ పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాను శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్ కేంద్రాల వివరాలను మండల పరిషత్ కార్యాలయంతోపాటు అన్ని జీపీ కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచమని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఈనెల 12వ తేదీలోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శిల దృష్టికి తేవాలన్నారు.

ఘనంగా ధ్వజస్తంభాల పూజలు

భూత్పూర్, డిసెంబర్ 7 : పట్టణంలోని ఆంజనేయస్వామి, శ్రీమునిరంగస్వామి ఆలయాల ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. శనివారం ఆయా ఆలయాల్లో భక్తులు ధ్వజస్తంభాలకు పసుపు, కుంకుమలతో పూజలు చేసి నీళ్లతో అభిషేకం చేశారు. అదేవిధంగా హోమాలు, యజ్ఞాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శోభారత్నం ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి

మక్తల్, డిసెంబర్ 7 : పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నట్లు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులపల్లి గ్రామ శివారులోని పంటపొలాల్లో కొంతమంది వ్యక్తులు, పందెం పెట్టుకుని పేకాట అడుతుండగా, పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసుల దాడులు నిర్వ హించి ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసు కోవడం జరి గిందన్నారు. వారితో నుంచి రూ.19వేలు, పది బైకులు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని ఎనిమిది మంది వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), డిసెంబర్ 7 : ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కౌకుంట్ల మండలకేంద్రం శివారులో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని ఇస్రంపల్లి గ్రామానికి చెందిన బోయ పెద్ద జహంగీర్(40) కౌకుంట్ల శివారులోని పొలంలో ఎండిన పత్తి కట్టెను తీసేందుకు తన ట్రాక్టర్‌ను అద్దెకు మాట్లాడుకున్నాడు. ఈ క్రమంలో శనివారం కట్టెను తీసి వాగు గెట్టుకు తరలిస్తుండగా మట్టి కుంగడంతో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ట్రాక్టర కింద పడి పెద్ద జహంగీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు జేసీబీ సాయంతో ట్రాక్టర్‌ను పక్కకు నెట్టి మృత దేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

శ్వేతారెడ్డికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న మాజీమంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 7 : నాగర్‌కర్నూల్ జిల్లా ఆవంచ గ్రామంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం నెలమాసికం కవడంతో ఈ సందర్భంగా ఆవంచ గ్రామంలోని శ్వేతాలక్ష్మారెడ్డి సమాది వద్ద మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, కుమారుడు స్వర ణ్‌రెడ్డి, కుమార్తె స్ఫూర్తి, కోడలు రోష్నిలు సమాదిపై పూలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

మక్తల్, డిసెంబర్ 7 : నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ కబడ్డీ పోటీలకు, సంఘం బండ గురుకుల పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 1వ తేదీన మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సీనియర్ మహిళ కబడ్డీ ఎంపిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని శివమణి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైనందుకు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు. ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరుగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.

ధన్వాడలో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేయాలి

ధన్వాడ, డిసెంబర్ 7 : విద్యాపరంగా వెనకబడిన ధన్వాడలో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాసులు, నాయకులు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గున్ముక్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ధన్వాడ అడబిడ్డలైన ఎంపీడీకే అరుణమ్మ, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రత్యేక చొరవ తీసు కొని ధన్వాడలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేసి చదువుల పరంగా ధన్వాడను ముందుకు తీసుక పోవాలన్నారు. సమావేశంలో నాయకులు శ్రీనివాసులు, రామలింగం, హన్మంతు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల్లో ఈడీవో తనిఖీ

మరికల్, డిసెంబర్ 7 : మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రాలను శనివారం నారాయణపేట ఈడీఎం విజయ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీ సేవ కేంద్రాల్లో వినియోగదారులకు అందుతున్న సేవాలను అడిగి తెలుసుకున్నారు. కార్య క్రమంలో డీఎం రామ్మోహన్, మీసేవ నిర్వాహకులు శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

టెమ్రిస్ గురుకులాల్లో సిబ్బంది నియామకం

మహ బూబ్‌నగర్ విద్యావి భాగం, డిసెంబర్ 7: జిల్లాలోని టెమ్రిస్ గురుకుల విద్యాలయాల్లో బోధన సిబ్బందిని మెరిట్ ప్రాతిపాదికన పొరుగు సేవల కింద ఎంపిక చేసినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శి తెలిపారు. జిల్లా కేంద్రంలోని టెమ్రిస్ పాఠశాల, కళాశాల బాయ్స్-1కు జేఎల్-తెలుగు పోస్టుకు రాధిక, మహ బూబ్‌నగర్ గర్ల్స్-2లో టీజీటీ-ఉర్దూ పోస్టుకు హస్నా బేగం, టెమ్రిస్ జడ్చర్ల గర్ల్స్-1లో పీజీటీ బయో సైన్స్‌కు హాజిరా ఆఫ్రీన్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. టీజీఎంఆర్-బాయ్స్-1 మహబూబ్‌నగర్‌లో జేఎల్ తెలుగు వెంకటయ్య, గర్ల్స్-2లో టీజీటీ ఉర్దూకు ఇస్రత్‌బేగం, టీజీఎంఆర్ జడ్చర్ల- గర్ల్స్‌కు పీజీటీ బయో సైన్స్‌కు హాజీరా ఆఫ్రీన్, పీజీటీ మ్యాథ్స్‌కు రేష్మా బేగం తదితరులు మెరిట్ ప్రాతిపాదికన ప్రథమ స్థానంలో నిలిచినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి పేర్కొన్నారు.

ఆర్ఎల్‌సీకి మెమో : టెమ్రిస్ విద్యాలయాల